'నమస్తే'పై దర్యాప్తు ఆపండి

- ఎఫ్ఐఆర్‌లోని అభియోగాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధం
- సీఎండీ, ఎడిటర్‌ను అరెస్టు చేయవద్దు
- పోలీసులకు రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు
- బిగ్‌బ్రదర్స్ ల్యాండ్‌పూలింగ్ కథనంపై కీలక ఉత్తర్వులు
- పత్రిక కథనం నేరపూరిత కుట్ర ఎలా అవుతుంది?
- మీర్‌పేట పోలీసులను నిలదీసిన న్యాయస్థానం
- తదుపరి విచారణ డిసెంబర్ 5కు వాయిదా

తాము నష్టపోయామని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా మీర్‌పేట పోలీసులు ఒకటో తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిని సవాల్ చేస్తూ సీఎండీ, ఎడిటర్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై విచారణ దశ నుంచే న్యాయస్థానం పలు ప్రశ్నలు సంధించింది. పత్రికలో వచ్చిన కథనానికి నేరపూరిత కుట్రకు సంబంధం ఏమిటని నిలదీశారు.

తాహైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): తెలంగాణ పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డీ దామోదర్‌రావు, నమస్తే తెలంగాణ దినపత్రిక ఎడిటర్ టీ కృష్ణమూర్తిపై అరెస్టు లాంటి ఎటువంటి చర్యలూ తీసుకోరాదని, వారిపై నమోదు చేసిన కేసు దర్యాప్తును నిలిపివేయాలని రాష్ట్ర హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీచేసింది. మీర్‌పేట పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దామోదర్‌రావు, టీ కృష్ణమూర్తి దాఖలు చేసిన వ్యాజ్యంపై జస్టిస్ కే లక్ష్మణ్ మంగళవారం విచారణ జరిపారు. తదుపరి విచారణను వచ్చే నెల ఐదుకు వాయిదా వేశారు.

కేసు వివరాలు ఇలా ఉన్నాయి..

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం నాదర్‌గుల్ గ్రామ పరిధిలోని 92 సర్వేనంబరులోని 290 ఎకరాల లావణి పట్టా భూములకు ఎసరు పెడుతూ ఓ ప్రైవేటు వ్యక్తి అసైనీలతో ఒప్పందం చేసుకోవడంపై 'నమస్తే తెలంగాణ' పూర్తి ఆధారాలతో అక్టోబర్ 31న వెలుగులోకి తెచ్చింది. సుమారు రూ.2600 కోట్ల భూదందాకు రంగం సిద్ధమైన వైనాన్ని 'బిగ్ బ్రదర్స్ ల్యాండ్ పూలింగ్' పతాక శీర్షికతో ప్రచురించింది. ఇందుకు స్పందించిన బాలాపూర్ తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి అనే వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కొందరు రైతులు.. తమ లావణి పట్టా భూమిని విక్రయించి ఆర్థికంగా బలపడేందుకు తాము ప్రయత్నిస్తున్నామని, ఈ క్రమంలో 'నమస్తే తెలంగాణ' కథనంతో సులు తదుపరి దర్యాప్తును కొనసాగిస్తే చట్ట ప్రక్రియను దుర్వినియోగం చేయడమే అవుతుందని స్పష్టంచేసింది. ఎఫ్ఐఆర్‌లోని అభియోగాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం పిటిషనర్ల ప్రాథమిక హక్కుకు విరుద్ధమని తేల్చిచెప్పింది. గుర్తించదగిన నేరం లేకుండానే సంబంధం లేని అభియోగాలు ఎఫ్ఐఆర్‌లో ఉన్నాయని అభిప్రాయపడింది. పత్రికల ద్వారా సాధారణ ప్రజలకు సమాచారాన్ని వ్యాప్తి చేయవచ్చునని, వాక్ స్వాతంత్ర్య హక్కులు దెబ్బతినే పరిస్థితులు ఉండకూడదని వ్యాఖ్యానించింది.

కథనానికి.. అభియోగాలకు సంబంధమేది?

పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపిస్తూ, పత్రికలో వచ్చిన కథనంలోని అంశాలకు పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లోని అభియోగాలకు, సెక్షన్లకు ఏమాత్రం సంబంధం లేదని తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పత్రిక భూమికి సంబంధించిన కథనాన్ని రాసిందని అన్నారు. దాని ఆధారంగా ఏదో కుట్ర జరిగిపోయిందంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం చెల్లదన్నారు. రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణానికి లోబడే పత్రికా కథనం ఉన్నదని తెలిపారు. కథనం ప్రచురణ వెనుక రాగద్వేషాలు లేవని చెప్పారు. కుట్ర, ఫోర్జరీ వంటి అభియోగాలతోపాటు ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కూడా వర్తిస్తుందని చెప్పడం చాలా దారుణమని అన్నారు. పత్రికలో కథనం వచ్చాక తహసీల్దార్, ప్రవీణ్ రెడ్డిపై ఫిర్యాదు చేశారని, ఆ వెంటనే బాలకృష్ణ మరో ఎడుగురు 'నమస్తే తెలంగాణ' పత్రిక సీఎండీ, ఎడిటర్లపై తప్పుడు అభియోగాలతో ఫిర్యాదు చేశారని తెలిపారు. ప్రజా ప్రయోజనాల కోసం పత్రికలో కథనం ప్రచురితమైందని చెప్పారు. ఆరోపించిన నేరాలకు పిటిషనర్లు ఏ దశలోనూ పాల్పడలేదన్నారు. వాస్తవాలను వెలుగులోకి తేవడమే నేరమన్నట్టుగా ఆ ఫిర్యాదు, ఆపై పోలీసుల ఎఫ్ఐఆర్ ఉన్నాయని అన్నారు. తక్షణమే పోలీసుల దర్యాప్తును నిలిపివేస్తూ స్టే ఇవ్వాలని కోరారు. పిటిషనర్లు ఇద్దరినీ అరెస్టు చేయకుండా కూడా పోలీసులకు ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తిచేశారు.

జస్టిస్ కే లక్ష్మణ్

పత్రికా స్వేచ్ఛ మేరకే కథనం

పోలీసుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీ నాగేశ్వర్‌రావు వాదనలు వినిపిస్తూ.. 'నమస్తే తెలంగాణ' కథనంపై నమోదైన పోలీసు కేసు ప్రకారం పిటిషనర్లపై కుట్ర, మోసం, ఫోర్జరీ, నకిలీ పత్రాలను అసలైనవని చెప్పడం.. దుష్ప్రవర్తన, నేరపూరిత కుట్ర వంటివే కాకుండా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం– 1989 కూడా వర్తిస్తుందని చెప్పారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రాజ్యాంగంలోని అధికరణం 19(1)(ఎ) ప్రకారం పత్రికా స్వేచ్ఛ మేరకు కథనం ప్రచురితమైందని, అందులోని అంశాలకు, పోలీసుల అభియోగాలకు ఏమైనా సంబంధం లేదా పొంతన ఉందా అని ప్రశ్నించింది. పోలీసుల కేసు దర్యాప్తు వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవని, అయితే, నిహారిక కేసులో సుప్రీం కోర్టు జారీచేసిన మార్గదర్శకాలను పరిశీలిస్తే, ఫిర్యాదుకు ఆధారమైన 'నమస్తే తెలంగాణ' పత్రిక కథనంలోని విషయాలకు, ఎఫ్ఐఆర్‌లో అభియోగాలకు ఏమాత్రం సంబంధం లేదని తెలిపింది. అందుకే ఎఫ్ఐఆర్ మేరకు దర్యాప్తును నిలిపివేస్తున్నట్టు స్పష్టంచేసింది. అంతేకాకుండా పిటిషనర్లు ఇద్దరినీ అరెస్టు చేయరాదని ఉత్తర్వులు జారీచేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఫిర్యాదుదారులైన టీ బాలకృష్ణ, పీ వెంకటేశ్, జీ ఎల్లమ్మ. కృష్ణ, టీ దశరథ, పీ రాజు, ఎస్ బాబు, బీ జోగులను అదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 5వ తేదీకి వాయిదా వేసింది.

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

నల్లగొండ జిల్లా మునుకుంట్లలో విషాదం

కంఠమహేశ్వరం(ఫైల్)

కట్టంగూర్, నవంబర్ 12: అప్పుల బాధలు భరించలేక ఓ యువరైతు ఆత్మహత్య చేసుకున్నాడు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం మునుకుంట్ల చెందిన తండు కంఠమహేశ్వరం (35) గ్రామంలో తనకున్న రెండు ఎకరాలతోపాటు మరో 4ఎకరాలు భూమిని కౌలుకు తీసుకున్నాడు. అప్పులు చేసి సాగుచేసిన పత్తిలో ఆశించిన దిగుబడి రాక నష్టపోయాడు. అప్పులు తీర్చే దారిలేక మనస్తాపానికి గురై సోమవారం వ్యవసాయ బావి వద్ద పురుగులమందు తాగాడు. కుటుంబ సభ్యులు నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి భార్య భవానీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవీందర్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ

పథకం పునరుద్ధరిస్తాం: తుమ్మల

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పథకాన్ని పునరుద్ధరించడానికి కావల్సిన నిధులు, పథకం అమలుపై వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ గోపి, సహకార సంస్థల ప్రతినిధులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. యాసంగి నుంచి రైతులకు అవసరమైన పనిముట్లు, యంత్రాలను సబ్సిడీపై సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని డైరెక్టర్ గోపి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మార్కెట్‌లోకి వచ్చిన పరికరాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.ఎగ్జిబిషన్‌కు రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో హైకోర్టు తీర్పు వాయిదా

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న కేసులో మంగళవారం హైకోర్టులో విచారణ ముగిసింది. ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌ను అనర్హులుగా ప్రకటించాలన్న పిటిషన్లపై హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీళ్లపై సుదీర్ఘ వాదనలను విన్న ద్విసభ్య ధర్మాసనం తన తీర్పును వాయిదా వేసింది. అంతకు ముందు బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదన వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి వాదన వినిపిస్తూ.. స్పీకర్ విధుల్లోకి కోర్టులు జోక్యం చేసుకునేందుకు వీల్లేదని తెలిపారు. దీంతో విచారణ ముగిసినట్టు ప్రకటించిన సీజే ధర్మాసనం.. తన తీర్పును రిజర్వు చేసింది.

సీసీటీవీ ఫుటేజీ సమర్పించండి

నగర సీపీకి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు ఓ వ్యక్తిని అక్రమంగా నిర్బంధించి, వేధించారన్న ఆరోపణల నేపథ్యంలో గత నెల 28 నుంచి 31 వరకు ఉస్మానియా పోలీస్ స్టేషన్‌లో రికార్డయిన సీసీటీవీ ఫుటేజీని సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ నెల 18న ఆ ఫుటేజీని సమర్పించాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌ను ఆదేశిస్తూ.. తదుపరి విచారణను అదే తేదీకి వాయిదా వేసింది. తమ సోదరుడిని పోలీసులు అక్రమంగా నిర్బంధించి, వేధించడంతోపాటు తమను బెదిరించి, కేసు నమోదు చేశారంటూ రాగన్నగూడెంకు చెందిన న్యాయవాది జే జోయల్, అతని సోదరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి మంగళవారం ఈ ఆదేశాలు జారీ చేశారు.

ఉలూం సొసైటీకి చుక్కెదురు

స్టేకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీ అనుమతుల రద్దుపై ఏఐసీటీఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఆ సొసైటీ ఆధ్వర్యంలోని ఇంజినీరింగ్,ఇతర కాలేజీల అనుమతుల రద్దును సమర్థిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పు వల్ల విద్యార్థులకు ఎలాంటి నష్టం వాటిల్లడం లేదని, అందువల్ల మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం తేల్చిచెప్పింది. ఒకవేళ ఏవైనా ఇబ్బంది ఎదురైతే కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్లకు స్పష్టం చేసింది.

కొండా సురేఖపై పరువు నష్టం కేసులో నేడు వాంగ్మూలాల నమోదు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు వేసిన పరువునష్టం దావాలో సాక్షుల వాంగ్మూలాల్ని ప్రజాప్రతినిధుల కోర్టు బుధవారం నమోదు చేయనుంది. ఇప్పటికే కేటీఆర్‌తోపాటు సాక్షి దాసోజు శ్రవణ్ వాంగ్మూలాన్ని నమోదు చేసిన కోర్టు మిగతా వారి వాంగ్మూలాల నమోదును పూర్తి చేయనుంది. తుల ఉమ, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్ ఈ కేసులో ఇతర సాక్షులుగా ఉన్నారు. వీరందరి వాంగ్మూలాల రికార్డు అనంతరం.. మంత్రి కొండా సురేఖకు సంజాయిషీ ఇచ్చుకొనే అవకాశాన్ని కోర్టు కల్పించనుంది.

నాగార్జున కేసులోనూ...

సినీనటుడు నాగార్జున దాఖలు చేసిన పరువు నష్టం కేసులో హాజరు కావాలని కోర్టు మంత్రి కొండా సురేఖకు సమన్లు జారీ చేసింది. బుధవారం ఆమె కోర్టుకు హాజరై వివరణ ఇవ్వనున్నారు.

డెడికేషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్, వినయ్ భాస్కర్

రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి
- బీఆర్ఎస్ శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి
- డెడికేటెడ్ కమిషన్‌కు వినతి

హైదరాబాద్, నవంబర్12 (నమస్తే తెలంగాణ): రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వానికి నివేదికను అందించాలని బీఆర్ఎస్ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి కోరారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు మంగళవారం నిర్వహించిన బహిరంగ విచారణలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నేతలతో కలిసి పాల్గొని అభిప్రాయాలను వ్యక్తంచేశారు. చైర్మన్‌తో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. అనంతరం సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ 6 నెలల్లో కులగణన, బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం ఆ విషయాన్నే మరిచిపోయిందని విమర్శించారు. రాజకీయ పార్టీలు, అన్ని సంఘాల ఒత్తిడితోపాటు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే సీఎం రేవంత్‌రెడ్డి బీసీ కమిషన్‌ను కాదని డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలో 75 ప్రశ్నలు ఉండటం, వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే సమాచారాన్ని సేకరించడం, సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో మళ్లీ చిక్కుల్లో పడే ప్రమాదముంటుందని కమిషన్‌కు సూచించారు. ఈ నేపథ్యంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా శాస్త్రీయం గా, లోతుగా అధ్యయనం చేసి నివేదిక రూ పొందించాలని చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ నేతలు స్వామిగౌడ్, పల్లె రవికుమార్‌గౌడ్, ఆంజనేయగౌ డ్, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు. డెడికేటెడ్ కమిషన్ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణకు దాదాపు 40సంఘాల నుంచి ప్రతినిధులు వచ్చి తమ అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు వెల్లడించారు.

నిర్మల్ జిల్లాలో సమస్యల సెగ

నిర్మల్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు సమస్యల సెగ తగులుతున్నది. ఇప్పటికే నిర్మల్ జిల్లాలోని చాలా చోట్ల రైతులు తమ సమస్యలను పరిష్కరించే వరకు సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించేది లేదని ప్రకటిస్తుండటం గందరగోళానికి దారి తీస్తున్నది. దిలావర్‌పూర్ మండలంలోని ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా, లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అక్కడి రైతులు సర్వేను బహిష్కరిస్తున్నట్టు ప్రకటించిదుమారం రేపారు. ఆయా ఘటనలతోపాటు జిల్లావ్యాప్తంగా మరికొన్ని చోట్ల కూడా సర్వే కోసం వస్తున్న ఎన్యూమరేటర్లను రైతులతో పాటు స్థానికులు నిలదీస్తున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా సర్వేలో పేర్కొన్న అంశాలపై మెజారిటీ ప్రజలు అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నారు. ఆస్తులు, అప్పుల విషయంలో వివరాలు సేకరించడాన్ని వారు తప్పుబడుతున్నారు. తమ ఆస్తులు, అప్పులతో సర్కారుకు సంబంధమేమిటని ప్రశ్నిస్తున్నారు.

వారికి ఎక్స్‌టెన్షన్ ఇవ్వొద్దు

హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ డిమాండ్

హైదరాబాద్, నవంబర్12 (నమస్తే తెలంగాణ): ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో పదవీ విరమణ పొందిన ఉద్యోగులను తిరిగి విధుల్లో కొనసాగించవద్దని హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సాగునీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అసోసియేషన్ నేతలు వినతిపత్రం అందజేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఆయా స్థానాల్లోనే యథావిధిగా కొనసాగిస్తుండడం వల్ల సీనియర్ అధికారులు ప్రమోషన్లు పొందలేకపోతున్నారని వాపోయారు.

నాటి సర్వే పండుగ.. నేడు సర్వం దండగ

మొదటిపేజీ తరువాయి...

చేస్తున్నది. ప్రజలను ఆ దిశగా చైతన్యవంతం చేయాల్సిన ప్రభుత్వ పెద్దలు సైతం ఎక్కడా దర్శనమివ్వకపోవడమే సర్వే కొనసాగుతున్న తీరుకు అద్దం పడుతున్నది.

నాడు ఒకేరోజు సమర్థంగా..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో 2014 ఆగస్టు 19న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో, దేశచరిత్రలోనే అపూర్వమైన రీతిలో 'స్వయం నిర్ణయం–అర్హులకే సంక్షేమం' లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఏకకాలంలో సమర్థంగా నిర్వహించింది. ప్రజలను అన్నివిధాలుగా సర్వేకు సంసిద్ధులను చేసింది. అధికార యంత్రాంగానికి సైతం పకడ్బందీగా శిక్షణ ఇచ్చింది. మొత్తంగా ఒకేరోజున 3.85 లక్షల మంది ప్రభుత్వ సిబ్బందిని ఉపయోగించి, 1.3 కుటుంబాల వివరాలను విజయవంతంగా సేకరించింది. 8 అంశాలపై 94 ప్రశ్నలతో సామాజిక, విద్య, ఉపాధి, ఉద్యోగ, కులం, ఉపకులాల గణాంకాలన్నింటినీ సేకరించి దేశాన్నే అబ్బురపరిచింది. తెలంగాణ జనాభాలో బీసీ కులాలు 51.08%, ఉన్నత కులాలు 21.5%, దళితులు 17.5%, గిరిజనులు 9.91%, మైనారిటీలు 14.46% చొప్పున ఉన్నట్టు ఆ సర్వే తేల్చింది. దళితుల్లోని 56 ఉప కులాలు, గిరిజనుల్లోని 16 తెగలు, మైనారిటీల స్థితిగతులను సైతం వివరంగా వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పరిమితులు, చట్టాలు, ఇతర న్యాయపరమైన వివాదాల నేపథ్యంలో మాత్రమే సర్వే ఫలితాలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం వెల్లడించలేదు. కానీ, సర్వే ఫలితాల ఆధారంగానే దేశానికి ఆదర్శవంతమైన అద్భుత పథకాలనెన్నింటినో కేసీఆర్ రూపకల్పన చేశారు. కల్యాణలక్ష్మి, గురుకులాల ఏర్పాటు, విదేశీ విద్యానిధి, రైతుబంధు, రైతుబీమా, చేపలపంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు.

దేశ, విదేశాల నుంచి తరలివచ్చిన ప్రజలు

నాడు సర్వేలో పాల్గొనేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ప్రజలందరూ సర్వేలో పాల్గొనేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా సెలవు దినంగా ప్రకటించింది. సర్వేలో పాల్గొనేందుకు లండన్, గల్ఫ్ తదితర దేశాల్లో స్థిరపడినవారు, ఉపాధి కోసం వెళ్లిన తెలంగాణ వారంతా నాడు పల్లెలకు ఉత్సాహంగా తరలివచ్చారు.దూరప్రాంతాల నుంచి సైతం సైకిల్ తొక్కుకుంటూ వచ్చి వివరాలను అందించడం విశేషం. సర్వే సమయానికి ఇంట్లో లేకపోతే మనం తెలంగాణ వాళ్లం కాకుండా పోతాం అనేంతగా ప్రజలు భావించారు. ఒక్కమాటలో చెప్పాలంటే 2014 ఆగస్టు 19న రాష్ట్ర వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణం నెలకొన్నది. సర్వేలో పాల్గొన్న 1.3 కోట్ల కుటుంబాల్లో దాదాపు 91.38 లక్షల కుటుంబాలు తమ ఆదాయ, వ్యయాలు, ఇతర గోప్యతకు సంబంధించిన సమాచారాన్ని ఏ భయం, సంకోచం లేకుండా స్వతంత్రంగా డిక్లరేషన్ సమర్పించాయి.

నాడు పండుగ.. నేడు దండుగ..

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో పాల్గొంటున్న 87వేల మందికిపైగా ఎన్యూమరేటర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వలేదు. ప్రజలకు కనీస అవగాహన కల్పించలేదు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ప్రజల్లో అనేక భయాలు నెలకొన్నాయి. నాడు స్వచ్ఛందంగా తరలివచ్చి, పేద, ధనిక తేడా లేకుండా సర్వేలో పాల్గొన్న ప్రజలే నేడు పూర్తిగా విముఖత చూపుతున్నారు. ఉన్న పథకాలు ఎక్కడ ఊడిపోతాయోనని, పన్నులు ఎక్కడ పెరిగిపోతాయోనని భయపడుతున్నారంటే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చని మేధావివర్గం, సామాజికవేత్తలు వివరిస్తున్నారు. పలుచోట్ల గ్రామాలకు గ్రామాలు సర్వేను బహిష్కరిస్తుండటం గమనార్హం. మొత్తంగా దిక్కు దిశ లేకుండా, అరకొర సమాచారాన్నే అధికారులు సేకరిస్తున్నారని, వెరసి ఈ సర్వే ద్వారా వచ్చే డాటాకు ఎలాంటి ప్రామాణికత, కచ్చితత్వం ఉండబోదని వివరిస్తున్నారు. ప్రజలే కాదు, ఎన్యూమరేటర్లు సైతం సర్వే తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాడు ఎనిమిది క్యాటగిరీల్లో 94 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినా, నేడు అంత కంటే తక్కువగా ఉన్న 75 ప్రశ్నలకు ప్రజల నుంచి సమాధానం రాబట్టలేక డీలా పడిపోతున్నారు.

ప్రభుత్వ పెద్దలు ఎక్కడ?

ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన సర్వేపై ప్రజలేమో కానీ ప్రభుత్వ పెద్దలు కూడా శీతకన్ను వేశారని సామాజికవేత్తలు, రాజకీయ విశ్లేషకులు వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఎక్కడా సర్వేలో పాల్గొన్న దాఖలాలు లేకపోవడం అందుకు నిదర్శనమని ఉదహరిస్తున్నారు. తొలుత మంత్రులు, కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తమ ఆస్తులు, ఆదాయ వివరాలను వెల్లడించి, సర్వే ఫారాల్లో నమోదు చేయించి స్ఫూర్తి నింపాల్సి ఉండగా ఆ దిశగా ఏ ఒక్కరూ ముందు నిలవకపోవడం గమనార్హం. సర్వే కొనసాగుతున్న క్రమంలోనూ మంత్రులు పొరుగు రాష్ట్రాల్లో, ఇతర పర్యటనల్లో ఉండటం, ప్రజాప్రతినిధులు పూర్తిగా భాగస్వాములు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): ఇంటింటి సర్వేపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్లో అవగాహన కల్పించి, పగడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం కనీస అవగాహన కల్పించకపోవడం వల్లే ప్రజలు సర్వేలో పాల్గొనేందుకు నిరాసక్తి చూపుతున్నారని వివరించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో, ఉద్యోగాలకు, కూలి పనులకు వెళ్లిన సమయంలో ఎన్యూమరేటర్లు వస్తున్నారని, వారి వివరాలను ఎలా? ఎప్పుడు? నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సెలవు ప్రకటించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు పత్రిక ప్రకటనలు ఇవ్వడంతోపాటు కులసంఘాల పెద్దలతో చర్చించాలని కోరారు.

-బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ

యాప్ ద్వారా కులగణన చేపట్టాలి

- అనవసర ప్రశ్నలతో సర్వే వివాదాస్పదం
- సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ
- మూసీ, హైడ్రాపై రేపు సమావేశం: కూనంనేని

హైదరాబాద్, నవంబర్ 12 (నమస్తేతెలంగాణ): కులగణనను అనవసరమైన ప్రశ్నలతో వివాదాస్పదం చేయొద్దని, ప్రత్యేక యాప్‌ను ద్వారా సరళతరమైన ప్రశ్నలతో ప్రజల వివరాలను పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ మగ్దూం భవనలో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. ఆర్థిక, రాజకీయ, సమానత్వం కలిగేలా కులగణన ఉండాలని సూచించారు. లగచర్ల దాడి ఘటన సరైంది కాదని, కానీ, రైతుల బాధను, ఆవేదనను కూడా ప్రభుత్వం అర్థం చేసుకోవాలని హితవు పలికారు. దాడి చేశారనే నెపంతో ఒక రాజకీయ పార్టీ ముద్ర వేసి చర్యలు తీసుకోవద్దని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని